# డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యం

**యువత భవిష్యత్తును చిన్నాభిన్నం చేస్తున్న మాదకద్రవ్యాలు -వర్ధన్నపేట మండలంలో భారీ అవగాహన సదస్సులు**

**ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా పోలీసుల చొరవ -పలు గ్రామాల్లో విద్యార్థులు, యువతకు అవగాహన**









వర్ధన్నపేట లో ర్యాలీ



**వర్ధన్నపేట/మార్చి 10(జర్నలిస్ట్ వార్త):**
మాదకద్రవ్యాల మహమ్మారిని తరిమికొట్టి, డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించడమే లక్ష్యంగా వర్ధన్నపేట పోలీసులు కదం తొక్కారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక - 99 రోజుల కార్యాచరణ లో భాగంగా బుధవారం మండలవ్యాప్తంగా భారీ అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. మండల కేంద్రంలోని ఎంఎంఆర్ ఫంక్షన్ హాల్‌తో పాటు ఇల్లంద, కట్రియాల, ఉప్పరపల్లి గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు, యువతకు డ్రగ్స్ వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వర్ధన్నపేట ఏ సి పి నర్సయ్య, ఎస్సై ఎన్. సాయి బాబు లు మాట్లాడుతూ, యువత తమ బంగారు భవిష్యత్తును డ్రగ్స్ రూపంలో బూడిద చేసుకోవద్దని హితవు పలికారు. సరదాగా మొదలయ్యే ఈ అలవాటు, క్రమంగా ప్రాణాంతక వ్యసనంగా మారి జీవితాలను నాశనం చేస్తోంది. డ్రగ్స్ వల్ల కేవలం శారీరక ఆరోగ్యమే కాకుండా, మానసిక స్థితి కూడా దెబ్బతింటుందిఅని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లోని యువతను లక్ష్యంగా చేసుకుని ఈ మహమ్మారి విస్తరిస్తోందని, దీనిని అడ్డుకోవడంలో ప్రతి పౌరుడు భాగస్వామి కావాలని పిలుపునిచ్చారు.

మండలంలోని అసాంఘిక కార్యకలాపాలపై పోలీసు శాఖ గట్టి నిఘా ఉంచిందని ఎస్సై సాయిబాబు హెచ్చరించారు. ఎవరైనా డ్రగ్స్ విక్రయించినా లేదా ప్రోత్సహించినా చట్టపరంగా కఠిన చర్యలు తప్పవన్నారు. వర్ధన్నపేటను డ్రగ్స్ రహిత మండలంగా తీర్చిదిద్దడమే తమ ప్రధాన ఉద్దేశమని స్పష్టం చేశారు. డ్రగ్ నార్కోటిక్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ మాదకద్రవ్యాల అక్రమ రవాణాపై పౌరులు అప్రమత్తంగా ఉండాలని, అనుమానిత సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలపాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సై రాజుతో, మున్సిపాలిటీ చైర్మెన్ పాలకుర్తి సారంగపాణి, ఎంపిడివో వెంకటరమణ, ఉపరపెల్లి సర్పంచ్ రాజు, కట్రియాల ఉపసర్పంచ్ నాంపల్లి రవీందర్, సెక్రటరీ శ్రీనివాస్, ఇల్లంద సర్పంచ్, ఉప సర్పంచ్ సెక్ రైటరీ రామ రావు,పాటు పలువురు ప్రజా ప్రతినిధులు, గ్రామ సర్పంచులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





ఇల్లంద గ్రామంలో



కట్రియాల గ్రామంలో



కట్రియాల గ్రామంలో

